విశాలాంధ్ర
కృష్ణా జిల్లా

ఎస్పీ జాషువాను కలిసిన గుడివాడ వన్ టౌన్ సీఐ

విశాలాంధ్ర-మచిలీపట్నం : గుడివాడ వన్ టౌన్ సీఐగా బాధ్యతల స్వీకరించిన కె ఇంద్ర శ్రీనివాసరావు జిల్లా ఎస్పీ జాషువా ని మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. 1998 సంవత్సరం బ్యాచ్ కి చెందిన శ్రీనివాస్ ఏలూరు దిశా మహిళా పోలీస్ స్టేషన్ నందు ఇన్స్పెక్టర్ గా విధులు నిర్వర్తిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా గుడివాడ వన్ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గుడివాడ వన్ టౌన్ సీఐగా బాధ్యతలు స్వీకరించిన మీరు శాంతి భద్రతల పరిరక్షణలో, అసాంఘిక కార్యకలాపాల అణచివేత లో , నేర నియంత్రణలో ప్రధాన పాత్ర పోషిస్తూ, మహిళల భద్రతకు కృషి చేయాలని, ప్రజా సమస్యలను పరిష్కరించడంలో జాప్యం చేయవద్దని ఆయన సూచించారు.

15న అగ్రిగోల్డ్ బాధితుల చలో విజయవాడ జయప్రదం చేయండి

విశాలాంధ్ర-గన్నవరం : అగ్రిగోల్డ్ బాధితులకు ఇచ్చిన మాటకు కట్టుబడి డిపాజిట్ దారులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి పెద్దు వాసుదేవరావు డిమాండ్ చేశారు. స్థానిక సీపీఐ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వాసుదేవరావు మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్రలో బాధితులకు ఇచ్చిన మాట నెరవేర్చాలని సూచించారు. 14 లక్షల మంది రూ.10 నుండి రూ.20 వేలు పొదుపు చేసుకున్న బాధితులు ఉన్నారని, వారికి న్యాయం చేయాలని కోరారు. ఈ నెల 15వ తేదీన విజయవాడలో జరిగే అగ్రిగోల్డ్ బాధితుల శంఖారావం దీక్ష, ప్రదర్శనలను జయప్రదం చేయాలని కోరారు.

ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ వేగవంతం చేయండి

విశాలాంధ్ర-మచిలీపట్నం : జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం చురుకుగా కొనసాగుతున్నదని, నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం పూర్తి చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి ఎంకే మీనా మంగళవారం అమరావతి సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి వివిధ జిల్లాల్లో ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమ నిర్వహణపై సమీక్షించారు. కలెక్టర్ బంగ్లా నుండి వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ జిల్లాలో ఫోటో ఓటర్ల జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం పురోగతి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారికి వివరించారు. జిల్లాలో జరుగుతున్న ఫోటో ఓటర్ల జాబితాల ప్రత్యేక సంక్షిప్త సవరణ కార్యక్రమం సంబంధించి ఇంటింటి వెరిఫికేషన్ పూర్తయిందన్నారు. ఓటర్ల జాబితాల ఇంటింటి వెరిఫికేషన్ లో ఇప్పటివరకు ఓటరుగా నమోదు కాని వారిని గుర్తించి, అట్టి వారి నుండి ఫారం- 6 సేకరించి ఓటరుగా నమోదుకు చర్యలు తీసుకుంటున్నట్లు, మరణించిన ఓటర్ల ను తొలగించుటకు నిబంధనల మేరకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఫోటో ఓటర్ల జాబితాల సంక్షిప్త సవరణ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల నుండి వచ్చిన ఫిర్యాదులపై తగిన వెరిఫికేషన్ నిర్వహించి పరిష్కార చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. డిఆర్వో ఎం వెంకటేశ్వర్లు వీడియో కాన్ఫరెన్సో పాల్గొన్నారు.

వారానికి ఒక్కరోజే!

- నిర్లక్ష్యానికి నిదర్శనంగా చినపాండ్రాక 24 గంటల ప్రభుత్వాసుపత్రి
- డ్యూటీ మిగిలిన రోజులు గైర్హాజర్
- మందులు ఇవ్వాలన్నా, ఇంజెక్షన్లు చేయాలన్న నర్సులే ఆధారం
- నోరు మెదపని వైద్యాధికారులు

దీనస్థితిలో ఉన్న చినపాండ్రాక 24 గంటల ఆసుపత్రి

ప్రజారోగ్యంపై వైద్యాధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షణ నిర్వహించి ప్రత్యేకదృష్టి పెట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాలు జారీచేస్తున్నప్పటికీ ఆ ఆదేశాలను తుంగలోతొక్కి కొంతమంది వైద్యసిబ్బంది తమ విధులకు గైర్హాజరవుతున్నప్పటికీ మండలస్థాయి వైద్యాధికారులు గానీ, జిల్లా వైద్యాధికారులు గానీ పట్టించుకోకపోవడం దారుణమని పలువురు రోగులు ఆరోపణలు చేస్తున్నారు. ఇది బంటుమిల్లి, కృత్తివెన్ను మండలాల సరిహద్దులో ఉన్న ప్రజారోగ్యానికి అందని ద్రాక్షలా మరీనా చినపాండ్రాక 24 గంటల ప్రభుత్వ ఆసుపత్రి ధీనస్థితి.

విశాలాంధ్ర-బంటుమిల్లి :- కృష్ణజిల్లా పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రులలో వైద్యసిబ్బంది నిత్యం విధుల్లో ఉంటుంటే ఒక్క చినపాండ్రాక 24 గంటల ఆసుపత్రిలో మాత్రం అరకొర సిబ్బంది మాత్రమే దర్శనమిస్తారు. మిగిలిన వారు రాలేదా అని ఎవరైనా అడిగితే జిల్లా వైద్యకేంద్రానికి వెళ్లారని వైద్యాధికారులు సమాధానం చెబుతున్నారని గ్రామాలలోని ప్రజలు ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో ఉన్న వైద్యశిబిరాలు ఎప్పటికపుడు సందర్శించి గ్రామస్తుల ఆరోగ్యస్థితి గతులను తెలుసుకోవాల్సిన ఎంపిహెచ్‌లు ఏనాడు గ్రామాలలో కనబడిన ధాఖలాలు లేవని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో ఉన్న ఏ ఒక్క ప్రభుత్వ ఆసుపత్రి సమస్యలు మీడియాలో, పత్రికలలో కనబడవు. కానీ రాష్ట్రం మొత్తంలో ఎప్పుడు సమస్యలతో నిండుకున్న ఏకైక ఆసుపత్రి చినపాండ్రాక 24 గంటల ప్రభుత్వ ఆసుపత్రి దుస్థితి. నిత్యం ఈ ఆసుపత్రి గురించి మీడియలో, పత్రికలలో వస్తున్నప్పటికీ జిల్లావైద్యాధికారులకు మాత్రం పట్టించుకున్న దాఖలాలు లేవని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

వారానికి ఒక్కరోజే విధులు

ఈ ఆసుపత్రిలో విధులు నిర్వహించే యూడీసీ, ఎంపిహెచ్‌ఓ, ఫార్మశిస్ట్, ఎంపీహెచ్‌లు ఇద్దరు, వీరు వారానికి ఒకరోజు వచ్చి విదులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం నర్సులు మాత్రమే రోగులకు మందులు ఇస్తూ కాలం గడుపుతున్నారు. ఈ ఆసుపత్రిలో ఎంతమంది సిబ్బంది ఉన్నారు, ఎంతమంది ప్రతిరోజు విదులు నిర్వహిస్తున్నారో పరిశీంచాల్సిన ఆసుపత్రి అభివృద్ధికమిటీ ఛైర్మన్ తనకు ఏర్పడిన సమస్యలపై ఇబ్బందులు పడుతూ ఆసుపత్రిపై దృష్టి పెట్టకపోవడంతో వైద్యసిబ్బంది ఎవరికీ వారు ఇష్టారాజ్యంగా ప్రవర్తిస్తూ విధులకు గైర్హాజరవుతున్నారు.

గైర్హాజరవుతున్న సిబ్బంది

ఆసుపత్రిలో ఉన్న వైద్యాధికారులు, జిల్లా వైద్యాధికారులు పర్యవేక్షణ లోపమే దీనికి కారణమని పలువురు ఆరోపణలు గుప్పిస్తున్నారు. వీరందరూ హైలెవిల్ రికమండేషన్లతో విధులకు గైరుహాజరు అవుతున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఈ విషయాలను జిల్లా కలెక్టర్ పరిశీలించి చినపాండ్రాక 24 గంటల ఆసుపత్రికి ప్రతిరోజూ గైరుహాజరవుతున్న వైద్యసిబ్బందిపై చర్యలు తీసుకుని, నిత్యం ఆసుపత్రిలో ఉండి విదులు నిర్వహించేటట్లు చూడాలని కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లేందుకు గ్రామాలలో ప్రజలు సిద్ధమైయ్యారు.

రోగులకు మందులు ఇస్తున్న డ్యూటి నర్సులు

రెండునెలల్లో సిబ్బందిని నియమిస్తాం

చినపాండ్రాక 24 గంటల ఆసుపత్రిని సామజిక ఆరోగ్య కేంద్రంగా మార్పుచేశారు, నెలరోజుల క్రితం ఎపివివిపి వారికి అప్పజెప్పారు, సామాజిక ఆరోగ్య కేంద్రానికి కావాల్సిన సిబ్బందిని రెండు నెలలలో పూర్తిగా నియమిస్తాం. -గీతాబాయి, డీఎం&హెచ్ఓ

చిరుధాన్యాల్లో పోషక విలువలు ఎక్కువ

విశాలాంధ్ర-పమిడిముక్కల: చిరుధాన్యాలలో అత్యధిక పోషక విలువలు ఉంటాయని గర్భిణులు వాటిని తీసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఉషా అన్నారు.మంగళవారం కపిలేశ్వరపురం అంగన్వాడీ కేంద్రంల్లో పోషణ మాసోత్సవాలలో భాగంగా గర్భవతులకు బాలింతలు కు అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాల ప్రాధాన్యత ను వివరించారు. చిరుధాన్యాలతో తయారు చేసిన పదార్ధాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో శాంత కుమారి ఎస్.సుధ సిహేచ్.కుమారి వి.విమల తదితరులు పాల్గొన్నారు.

రెండో విడతగా 422 పింఛన్లు

విశాలాంధ్ర-కూచిపూడి : పామర్రు నియోజకవర్గంలోని మొవ్వమండలంలానికి ఈ నెలలో రెండో విడత వైయస్సార్ ఫెంక్షన్ కానుకగాకొత్త పింఛన్లు 235 మంగళవారం విడుదలైనాయి. కొత్త పెన్షన్లు ఈ నెలలో 422 మంజూరు కాగా వాటిల్లోతొలి విడత విడుదలైన 187 పెన్షన్లుఅధికారులు ఆదేశాలు సారం లబ్దిదారులకు ఈనెల 5వ తేదీలోపు పంపిణీ చేశారు. రెండో విడతగా మంజూరై విడుదలైన 235 పెన్షన్లు ప్రజా ప్రతినిధులు, గృహసారథులు ద్వారా అందజేయాలని ప్రభుత్వం ఆదేశించడంతో పంపిణీకి సిద్ధం చేశారు. కాగా రెండో విడత మంజూరైన కొత్త పింఛన్లకు విడుదలైన మొత్తం రూ.6,59,500లు బ్యాంకుల నుంచి తెచ్చిన వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు వాలంటీర్లకు అందజేశారు. సచివాలయాల వారీగా కేటాయించిన రెండో విడత నూతనపెన్షన్లు ఇవే... అవిరిపూడి సచివాలయానికి33, అయ్యంకికి12, భట్లపెనుమర్రుకు8, చినముత్తేవికి4, కాజ-1కి 17, కాజ-2 కు 15, కోసూరుకు21, కూచిపూడి కి 9, మంత్రి పాలెం కు 12, మొవ్వ-1 కు 17, మొవ్వ-2 కు 12, నిడుమోలుకు26, పెదముత్తేవికి11, పెదపూడికి 24, పెదసనగల్లుకు7, వేములమడ సచివాలయానికి 7 వైయస్సార్ ఫెంక్షన్ కానుకలు విడుదలైనాయి.

వృద్ధులకు పౌష్టికారం

విశాలాంధ్ర-గుడివాడ : మార్కెట్‌యార్డ్ మాజీ డైరెక్టర్ వర్రే ఈశ్వరరావు 6వ వర్ధంతిని పురస్కరించుకొని మంగళవారం ఈశ్వరరావు సతీమణి మామిడికోళ్ల - పెసరమిల్లి సర్పంచ్ వర్రె విజయలక్ష్మి ఆధ్వర్యంలో పట్టణంలోని కరుణపీఠం, శాంతి, మమత వృద్ధాశ్రమాలలో వృద్ధులకు పౌష్టికాహారం పండ్లు పంపిణీ చేయాడం అభినందనీయమాని ఎడిటర్ మత్తి శ్రీకాంత్ అన్నారు. ఈ కార్యక్రమంలో పెసరమిల్లి గ్రామ మాజీ వైస్ ప్రెసిడెంట్ అల్లూరి రామశాస్త్రి, పంచాయతీ బోర్డు మెంబర్ అల్లూరి నాగనాంచారయ్య తదితరులు పాల్గొన్నారు.

చింతాకు 'కీర్తి' పురస్కారం

విశాలాంధ్ర-కూచిపూడి : పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం ప్రకటించిన, 'కీర్తి' పురస్కారాన్ని కూచిపూడి నాట్యాచార్యులు, శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం అసిస్టెంట్ ప్రొఫెసర్, ఉస్తాద్.బిస్మిల్లా ఖాన్ యువ పురస్కార్ గ్రహీత డాక్టర్ చింతా రవి బాలకృష్ణ ఆ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య తంగెడ కిషన్ రావు మంగళవారం మధ్యాహ్నం అందుకొన్నారని శ్రీ సిద్ధేంద్ర యోగి కూచిపూడి నాట్య కళా పీఠం ప్రధానాచార్యులు కళారత్న డాక్టర్ వేదాంతం రామలింగ శాస్త్రి వెల్లడించారు. హైదరాబాదులోని తెలుగు విశ్వవిద్యాలయం ప్రాంగణంలో డాక్టర్ నందమూరి తారక రామారావు కళామందిరంలోజరిగిన కీర్తి పురస్కారాల బహుకరణ కార్యక్రమం నిర్వహించారన్నారు.

జిల్లా నైపుణ్యాభివృద్ధిచే మినీ జాబ్‌మేళా



విశాలాంధ్ర-గుడివాడ : రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థచే మంగళవారం జిల్లాలోని నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు మిని జాబ్‌మేళాను నిర్వహించినట్లు జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి ఎస్.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం స్థానిక కె.బి.ఆర్ ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో మిని జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ జాబ్‌మేళాలో ఇన్నోవసోర్స్ సర్వీసెస్, డిమార్టు, వరుణ్ మోటారు కంపెనీలు పాల్గొని 38మంది అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించి 13 మందిని తదిపరి ఇంటర్వ్యూలకు ఎంపికయ్యారన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ హరిధర్మేంద్ర, సూపరింటెండ్ శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు జయరాజు, తుర్లపాటి మధు, శేషుబాబు, నాగంజనేయులు, హెచ్‌ఆర్ ప్రతినిధులు, కళాశాల అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

విశాలాంధ్ర-పెదపారుపూడి : మండలంలోని వెంట్రప్రగడ, వానపాముల గ్రామ సచివాలయాల పరిధిలోని గ్రామీణ ప్రాంత ప్రజలకు అగ్ని ప్రమాదాలపై గుడివాడ అగ్నిమాపక అధికారి జే. ఆంజనేయులు ఆధ్వర్యంలో సిబ్బంది జి. శ్రీనివాసరావు, బి శ్రీనివాసరావు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ ఇంటిలో అగ్ని ప్రమాదం సంభవిస్తే ప్రతి ఒక్కరూ ఆరుబయట సురక్షిత ప్రాంతానికి వెళ్లాలని, లిఫ్టను ఉపయోగించ రాదని, విలువైన వస్తువులు ఉన్నాయని సమయాన్ని వృధా చేసుకోరాదని, మూలలలో టాయిలెట్లలో తలదాచుకో రాదని, విద్యుత్ పరికరాలకు నిప్పంటుకుంటే నీళ్లతో ఆర్ప వద్దని, తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వెంట్రప్రగడ సర్పంచ్ అప్పికట్ల ఆశాజ్యోతి, ఆయా సచివాలయాల సిబ్బంది, వాలంటీర్లు, ఆశ వర్కర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ఉద్యోగులకు 'మ్యాన్ ఆఫ్ ది మంత్'

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : విధి నిర్వహణలో అప్రమత్తతో ఉంటూ రాబోతున్న ప్రమాదాన్ని తక్షణం గుర్తించి సకాలంలో చర్యలు తీసుకున్నందుకు విజయవాడ డివిజన్‌లోని నలుగురు ఉద్యోగులకు దక్షిణ మధ్య రైల్వే విజయవాడ డివిజన్‌లోని శ్రీ డివిజనల్ రైల్వే మేనేజర్ జనరల్ మేనేజర్ "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డులను విజయవాడ డిఆర్ఎం నరేంద్ర ఎ పాటిల్ అందజేశారు.మంగళవారం వర్చువల్ సేఫ్టీ మీటింగ్‌లో ఆయన ఈ అవార్డులను ప్రదానం చేశారు.జీఎం అరుణ్ కుమార్ జైన్ రైల్ నిలయం నుండి ప్రిన్సిపల్ హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్- ఆరు డివిజనల్ రైల్వే మేనేజర్లు (డిఆర్ఎంలు) కార్యాలయాల నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.జీఎం సమయపాలన,సరుకు రవాణా లోడింగ్ పనితీరును సమీక్షించారు. ముఖ్యంగా భద్రతపై దృష్టిని మరింత మెరుగుపరచడానికి ఫీల్డ్ సిబ్బందితో మరింత పరస్పర చర్య చేయాలని అధికారులను ఆదేశించారు.

రైలు సర్వీసుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని డివిజనల్ రైల్వే మేనేజర్లందరికీ సూచించారు.అనంతరం డివిజన్‌లో సేఫ్టీ అవార్డులను పొందిన వారిని అభినందించారు. రైలు ప్రయాణాల విధుల్లో అసాధారణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ ప్రతిచోట భద్రతా అంశాలపై దృష్టి పెట్టాలని కోరారు. "మ్యాన్ ఆఫ్ ద మంత్" సేఫ్టీ అవార్డు పొందిన వారిలో ఎమ్.వేణు(ఎల్‌పిఎమ్) గత నెల16న రైలు నెం.12616 (న్యూఢిల్లీ-చెన్నై)లో విధినిర్వహణలో ఉన్న సమయంలో రైలు లింక్ తెగిపోవడం గుర్తించి తక్షణం స్పందించి కాపాడినందుకు భద్రతా అవార్డును అందుకున్నారు.సీనియర్ టెక్నీషియన్ జి. దుర్గా ప్రసాద్ గత నెల 24న విజయవాడ స్టేషన్‌లోని ప్లాట్‌ఫారమ్‌లో 4లో ఉన్న రైలులో కప్లర్‌లను వేలాడదీయడం విరిగిన కేబుల్‌లను గుర్తించినందుకు సేఫ్టీ అవార్డును అందుకున్నారు.ట్రాక్ మెయింటెయినర్ (బాపట్ల) శీనివాసరావు, గత నెల 11న ప్రధాన బ్రిడ్జి ప్రదేశంలో గుర్తించబడిన ఎస్ఈజె క్రాక్ మధ్య యాక్టింగ్ కీమాన్ డ్యూటీని నిర్వహిస్తున్నప్పుడు. అతను వెంటనే ట్రాక్‌ను రక్షించాడు, మిడ్-సెక్షన్‌లో పెద్ద ప్రమాదాన్ని నివారించడానికి సంబంధిత అధికారులకు సమాచారం ఇచ్చాడు.ఒంగోలుకు చెందిన అనిల్ కుమార్ గూడ్స్ రైలులో భారీ పొగలు,నిప్పురవ్వలను గమనించారు.అతని నిశితమైన పరిశీలన మరియు చురుకుదనం వల్ల పెద్ద ప్రమాదం తప్పింది దాని నిమిత్తం భద్రతా అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ఏడిఆర్ఎం శ్రీనివాసరావు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీఎం జగన్‌కు స్వాగతం



విశాలాంధ్ర-పెదపారుపూడి : వైసీపీ అధినేత, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి లండన్ పర్యటన ముగించుకుని ఆంధ్రప్రదేశ్‌లో అడుగుడుపెడుతున్న సందర్భంగా మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్, గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ తదితరులు మంగళవారం తెల్లవారుజామున విజయవాడ గన్నవరం విమానాశ్రయానికి వెళ్లి పుష్పగుచ్చాలు అందజేసి స్వాగతం పలికినట్లు వైసిపి సేవా విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గోళ్ల సోమేశ్వరరావు పెదపారుపూడిలో మంగళవారం తెలిపారు.

విస్సన్నపేట ఈవో పదోన్నతిపై బదిలీ

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: విస్సన్నపేట పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా పనిచేస్తున్న బీఎస్ఎస్.శ్రీనివాసరావు పదోన్నతిపై బదిలీ అయ్యారు. సుమారు మూడు సంవత్సరాలుగా ఇక్కడి పంచాయతీ కార్యనిర్వహణాధికారిగా ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం ఆయనకు తూర్పుగోదావరి జిల్లా రాజవరం మండల గ్రామీణాభివృద్ధిశాఖ అధికారిగా పదోన్నతి కల్పిస్తూ అధికారులు బదిలీ చేశారు.

జోనల్ స్థాయి క్రీడలు ప్రారంభం

విశాలాంధ్ర-విస్సన్నపేట టౌన్: తిరువూరు జోనల్ స్థాయి క్రీడలను మంగళవారం విస్సన్నపేటలో పలువురు ప్రజాప్రతినిధులు ప్రారంభించారు. మండలంలోని పుట్రేల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఆరంభమైన ఈ క్రీడలను జడ్పీటీసీ సభ్యుడు బీమిరెడ్డి లోకేశ్వరరెడ్డి ప్రారంభించగా, సర్పంచి కారుమంచి స్వాతి, ఎంపీపీ పిల్లి మెర్సీ వనజాక్షి, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బైక్‌ను తగలపెట్టిన దుండగులు

విశాలాంధ్ర-గన్నవరం : గన్నవరం గవర్నమెంట్ హాస్పటల్ ఎదురుగా సిఎస్ఐ చర్చి పక్కన బైక్‌ను మంగళవారం తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ద్విచక్రవాహనాన్ని తగలబెట్టారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థులకు శాపంగా రహదారి

విశాలాంధ్ర-కూచిపూడి : మొవ్వమండలంలోని కూచిపూడి సిద్ధేంద్ర ఓరియంటల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వద్ద రహదారి గోతులతో విద్యార్థులు నరకయాతన అనుభవిస్తున్నారు. వర్షం వస్తుందంటేనే భయపడాల్సి వస్తోందని గగ్గోలు పెడుతున్నారు. సోమవారం భారీ వర్షంతో నీళ్ళు నిడబడి ఆ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులు పాఠశాల రాకపోకలకు ఇబ్బందులు పడ్డారు. మంగళవారం సైతం గోతులలో నీరు ఉండటంతో జాగ్రత్త పడాల్సిన పరిస్థితి సంభవించింది. సైకిల్ పై వచ్చే విద్యార్థులు సైతం ఫీట్లు చేయాల్సిన పరిస్థితివచ్చింది. పాఠశాలలకు ప్రధాన రహదారికి ఇరువైపులా పడిన గోతులు వర్షంతో నిలబడిన నీరు ప్రమాదాలకు నిలయంగా మారాయి. రహదారి అభివృద్ధి చేయకపోయినా కనీసం గోతులనుపూడ్చి ఇబ్బందులు తొలగించాలంటూ ఉపాధ్యాయ, విద్యార్థి కుటుంబాలు అధికారులను కోరుతున్నారు.

విద్యార్థులు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి : ఘట్టమనేని

విశాలాంధ్ర-ఘంటసాల: విద్యార్థులందరూ చదువులో గొప్ప స్థాయికి ఎదగాలి, సమాజానికి ఉచితంగా సేవ చేయాలని ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ మెంబర్ ఘట్టమనేని బాబురావు పేర్కొన్నారు. మండల పరిధిలోని గోగినేనిపాలెం జడ్పీ హైస్కూల్లో మంగళవారం పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు అందరికీ గోగినేనిపాలెం గ్రామ పూర్వ విద్యార్థి ఘట్టమనేని బాబురావు(ఇంటర్నేషనల్ లైన్స్ క్లబ్ డైరెక్టర్) ఆధ్వర్యంలో పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. పాఠశాలలో విద్యను అభ్యసిస్తున్న మొత్తం 149 మంది విద్యార్థులకు గానూ, 6,7,8 తరగతులు చదువుతున్న మొత్తం 79 మంది విద్యార్థినీ విద్యార్థులకు ఒక్కొక్కరికి మూడు నోటు పుస్తకములు స్కూల్ బ్యాగులను అందించడం జరిగింది. అలాగే 9 మరియు 10 తరగతులు చదువుతున్న మొత్తం విద్యార్థులు 70 మందికి ఒక్కొక్కరికి మూడు నోటు పుస్తకములు చొప్పున ఉచితంగా అందించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల యొక్క విలువైన సమయాన్ని చదువుకోవడం కోసం వెచ్చించి, మంచి పౌరులుగా ఉన్నత స్థాయికి ఎదిగి, సమాజంలో వెనుకబడిన పేద బడుగు బలహీన వర్గాల నిరుపేదలు అందరికీ, భవిష్యత్తులో ప్రతి ఒక్కరూ తమ యొక్క చేతనయినంత సహాయం అందించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు తమ్మన వేణుగోపాలరావు మాట్లాడుతూ, దాత ఘట్టమనేని బాబూరావుకు తమ పాఠశాల తరఫున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు 30 మందికి నోటి పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమానికి గోగినేనిపాలెం గ్రామ వాస్తవ్యులు అత్తలూరి గోపాలకృష్ణ, ఘట్టమనేని మారుతీ ప్రసాద్, జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శి కుంపటి వెంకటేశ్వరరావు, మాలెంపాటి నరసింహారావు, శ్రీనివాసరావు, అజయ్ బాబు, శివ మొదలైన వారు హాజరయ్యారు. వీరితోపాటుగా పాఠశాల సిబ్బంది అందరూ పాల్గొని ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

గుభాళించిన సినీ స్వర సౌరభం

విశాలాంధ్ర-విజయవాడ కల్చరల్ : పద్మశ్రీ ఘంటసాల చైతన్య వేదిక, తెలుగు కళావాహిని, జి ఆర్ కె పోలవరపు సాంస్కృతిక సమితి, శ్రీ కళాభారతి సంయుక్త ఆధ్వర్యంలో మంగళవారం సాయంత్రం కౌతా పూర్ణానందం కళావేదికపై జరిగిన సినీ సంగీత విభావరి సినీ సినీ స్వర సౌరభాలను గుభాళింపజేసింది. గాయనీ గాయకులుగా స్వాతి, వి కామేశ్వరి, షబనా, రాజ్యలక్ష్మి, శ్యాంప్రసాద్, కోట వెంకటేశ్వరరెడ్డి, వెంకట్, దేవిడ్ రాజు, అబ్రహం, శ్రీనివాసరావు, జగన్మోహనరావులు నాటి నేటి మేటి చిత్రాలలోని పలు సినీ గీతాలను రస రమ్యంగా పాడి శ్రోతలకు శ్రవణానందాన్ని కలిగించారు. చింతకాయల చిట్టిబాబు పర్యవేక్షించగా అతిథులుగా గోళ్ళ నారాయణరావు, డాక్టర్ చెట్లపల్లి మారుతి ప్రసన్న, సింగంశెట్టి చంద్రశేఖర్ తదితరులు పాల్గొని గాయనీ గాయకులను అభినందిస్తూ ప్రసంగించారు.

బిగ్ బాస్ సీజన్ 7 అసోసియేట్ స్పాన్సర్‌గా హైయర్ ఇండియా

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): మేజర్ అప్లయెన్సెస్‌లో ప్రపంచంలోనే నంబర్ వన్ బ్రాండ్ హైయర్ అప్లయెన్సెస్ ఇండియా, ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగు సీజన్ 7 కోసం అసోసియేట్ స్పాన్సర్‌గా వ్యవహరిస్తున్నట్లు వెల్లడించింది. విభిన్నమైన, ఆసక్తికరమైన పోటీదారుల కలయికతో, భావోద్వేగాలు, వినోదంతో నిండిన రోలర్‌కోస్టర్ రైడ్‌గా నిలిచే బిగ్ బాస్ తెలుగు ఇప్పుడు ఓటీటీ ప్లాట్‌ఫారమ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్, స్టార్ మాలో ప్రసారం చేయబడుతుందని హైయర్ అప్లయన్సెస్ ఇండియా ప్రెసిడెంట్ సతీష్ ఎన్ ఎస్ పేర్కొన్నారు.

పోస్ట్‌పెయిడ్ కస్టమర్ల కోసం 'వి ప్రయారిటీ'

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): ప్రముఖ టెలికాం ఆపరేటర్ వి, తమ అధిక విలువైన పోస్ట్‌పెయిడ్ వినియోగదారుల కోసం విలక్షణమైన కస్టమర్ సేవా అనుభవాన్ని అందించడానికి 'వి ప్రయారిటీ' అనే కొత్త సేవను పరిచయం చేసింది. ఎంపిక చేసిన సర్కిల్‌లో నిర్వహించిన నమూనా సేవల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ నూతన సేవలను ప్రారంభించటం జరిగింది. వి ప్రయారిటీ సేవను కస్టమర్ అనుభవం, పనితీరుపై దృష్టి పెట్టడానికి రూపొందించబడింది. వి పోస్ట్‌పెయిడ్ కస్టమర్‌లు రూ.699 అంతకంటే ఎక్కువ అధిక అద్దె ప్లాన్‌లు, నాలుగు లేదా అంతకంటే ఎక్కువ కుటుంబ ప్లాన్‌లు ఉన్నవారు ఈ ప్రయారిటీ సేవను పొందవచ్చు. ఇంకా, ఇది సీనియర్ సిటిజన్లు, 10 సంవత్సరాలు లేదా అంతకంటే ఎక్కువ కాలం పాటు వున్న వి లాంగ్ టర్మ్ కస్టమర్లకు కూడా విస్తరించబడింది.

విశాలాంధ్ర ఎన్టీఆర్ జిల్లా

మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దాం -పర్యావరణాన్ని కాపాడుకుందాం

నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : పర్యావరణ పరిరక్షణకు విత్తనాలతో కూడిన మట్టి వినాయక ప్రతిమలనే పూజిద్దామని నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ నగర వాసులకు విజ్ఞప్తి చేశారు. ఈ విగ్రహాలను నిమజ్జనం చేశాక మొక్కలు మొలుస్తాయని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాల వల్ల కాలుష్యం పెరిగి మానవాళికి ప్రమాదం వాటిల్లుతుందని చెప్పారు. నగరంలో పీవోపీతో తయారు చేసిన వినాయక విగ్రహాలు ఉపయోగించకుండా స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, ఎన్జీవోలు, నగర ప్రజలు సహకరించాలని కోరారు. వినాయకుడి ప్రతిమను మట్టితో ఎలా చేయాలి అన్న దానిపై విజయవాడ నగర పాలక సంస్థ ఒక వీడియో ద్వారా వివరిస్తూ దాన్ని సోషల్ మీడియాలో రిలీజ్ చేసి అందరిని విత్తనాలతో కూడిన మట్టి విగ్రహాన్ని పూజించేలా వివరిస్తున్నట్లు తెలిపారు.

నిబంధనలు ఉల్లంఘించిన వారికి రూ.4,350 జరిమానా

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : నగర పాలక సంస్థ నిబంధనలు ఉల్లంఘించిన పలువురిపై నేరం రుజువు కావటంతో కార్పొరేషన్ కోర్టు న్యాయమూర్తి వీ.విజయ్‌కుమార్‌రెడ్డి వారికి అపరాద రుసుం విదిస్తూ తీర్పు చెప్పారు. నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో ప్రతివారం నిర్వహిస్తోన్న కార్యక్రమంలో భాగంగా మంగళవారం సర్కిల్-2 కార్యాలయంలో మొబైల్ కోర్టు నిర్వహించారు. న్యాయమూర్తి సర్కిల్-2 పరిధిలోని రోడ్లపై చెత్త వేసేరిని, మురుగు ప్రవాహానికి అటంకం కలిగించేవారిని, రోడ్ల పైన పెంపుడు జంతువుల్ని వదిలేవారిని, లైసెన్స్ లేకుండా వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై కేసులు నమోదుచేసి వారిని న్యాయమూర్తి ముందు హాజరు పర్చారు. ఆయా నేరాలను పరిశీలించిన న్యాయమూర్తి నిందితులపై నేరం రుజువు కావటంతో రూ.4,350 రూపాయలు అపరాద రుసుం విదించారు. మరోసారి నిబంధనలకు విరుద్ధంగా వ్యవరిస్తే చట్ట ప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

రాధనగర్‌లో చోరీ

విశాలాంధ్ర-విజయవాడ (క్రైం) : విజయవాడ రాధనగర్‌లో మంగళవారం చోరీ జరిగింది. కృష్ణవేణి నాలుగు పోర్షన్‌లో ఉన్న రేకుల షెడ్‌లోని ఒక పోర్షన్‌లో ఉంటుంది. రాత్రి తలుపులు దగ్గరికి వేసి నిద్రపోయారు. ఉదయం లేచి చూసేసరికి బీరువాలో ఉండాల్సిన బంగారు వెండీ అభరణాలను గుర్తుతెలియని దుండగులు దోచుకున్నారు. ముప్పావు కాసు బంగారం, వెండీ పట్టీలు, రూ.5 వేలు నగదు చోరీ జరిగింది. ఈ మేరకు బాధితురాలు పాయకాపురం పోలీసులను అశ్రయించారు.

నీటిని బట్టి వాణిజ్యపంటల సాగు : కలెక్టర్ ఢిల్లీరావు

విశాలాంధ్ర-విజయవాడ : వర్షాభావ పరిస్థితులు, జలాశయాల్లో తక్కువ నీటి నిల్వలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యామ్నాయ వాణిజ్య పంటలు సాగు చేసుకునేలా రైతులకు నిపుణులు తెలియజేయాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు అన్నారు. స్థానిక నీటి పారుదల సర్కిల్ కార్యాలయంలో రైతు శిక్షణ కేంద్రంలో మంగళవారం నీటి పారుదల సలహామండలి, వ్యవసాయ సలహా మండలి 3వ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శ్రీశైలం, నాగార్జున సాగర్, పులిచింతలలో తక్కువ నీటి నిల్వలు ఉన్నాయని చెప్పారు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో జోన్-2, నవంబరు నెలలో రావాల్సిన జోన్-3 పరిధిలో మండలాలకు సాగునీటి సరఫరా జరిగే పరిస్థితులు కనబడటం లేదన్నారు. ఈ ఏడాది ఖరీఫ్‌లో లక్ష ఎకరాల్లో వరి, 75 వేల ఎకరాల్లో పత్తి, 45వేల ఎకరాల్లో మిరప, 10వేల ఎకరాల్లో మొక్కజోన్న పంటలను రైతులు సాగుజేస్తున్నారని తెలిపారు. ప్రస్తుత పంటలు, సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అక్టోబరు, నవంబరు, డిసెంబరు నెలల్లో 45 నుంచి 50 రోజులలో పంట చేతికి వచ్చే మినుము, కంది, పెసర, శనగలు, ఉలవలు, నువ్వులు వంటి ఆరుతడి పంటలను వేసుకొనేలా సూచనలు చేయాలన్నారు. మంగల, గ్రామ, స్థాయిలో వ్యవసాయ, జలవనరుల శాఖ అధికారులు వాస్తవ పరిస్థితులను వివరించి రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ప్లానింగ్ బోర్డు వైఎస్ చైర్మన్ మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మొండితోక అరుణ్‌కుమార్, వ్యవసాయ సలహామండలి చైర్మన్ దామోదర్‌రెడ్డి, ఇరిగేషన్ ఎస్ఈ టీజేహెచ్.ప్రసాద్‌బాబు, పులిచింతల ప్రాజెక్టు ఎస్ఈ శ్రీరామకృష్ణ, కేసీ డివిజన్ ఈఈ కృష్ణారావు, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ కె.మంగమ్మ, సలహామండలి సభ్యులు పాల్గొన్నారు.

అర్హులైన గిరిజనులకు అటవీ హక్కుల పత్రాలు

విశాలాంధ్ర-విజయవాడ కార్పొరేషన్ : అటవీ హక్కుల చట్ట నిబంధనలను పరిశీలించి గిరిజనుల పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో కలెక్టర్ మగళవారం అటవీ హక్కుల చట్ట 2006(ఆర్ఓఎఫ్ఆర్) జిల్లా స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెడ్డిగూడెం మండలం అన్నరావుపేట గ్రామానికి చెందిన ఎనిమిది మంది గిరిజనులకు 11.40 ఎకరములకు సంబంధించి పట్టాలు మంజూరు చేయవలసిందిగా కోరడటం జరిగిందన్నారు. గత కొన్నేళ్ళుగా సాగు చేసుకుంటున్న అటవీ భూములకు పట్టాలు మంజూరు చేయాలని అప్పీల్ చేసుకోవడం జరిగిందన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ చట్ట ప్రకారం నిబంధనలు పరిశీలించి అర్హత మేరకు పట్టాలు మంజూరు చేయాలన్నారు. ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించి అర్హులైన వారికి పట్టాలను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. రెండు రోజుల్లో పూర్తి స్థాయి సమీక్ష నిర్వహించి, పట్టాలు మంజూరు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని అటవీ అధికారులు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖాధికారి అప్పన్న, జిల్లా గిరిజన సంక్షేమాధికారి ఎం.రుక్మాంగదయ్య, లబ్దిదారులు పాల్గొన్నారు.

మందకృష్ణ ఉద్యమ కారుడా : బ్రహ్మయ్య

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : ఆంధ్రప్రదేశ్‌లో మాదిగల అస్తిత్వాన్ని అధం పాతాళానికి తొక్కిన చంద్రబాబుకు మంద కృష్ణ మాదిగ మద్దుతు తెలుపుతున్నారని ఇది ప్రజాస్వామ్యం అవుతుందా అని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ ప్రశ్నించారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మందకృష్ణ ఒక ఉద్యమ కారుడా,తెలుగుదేశం పార్టీ కార్యకర్త అని ప్రశ్నించారు. స్కిల్ డెవలప్మెంట్ అవినీతి కేసులో జైలు పాలైన చంద్రబాబుకి మందకృష్ణ ఎమ్మార్పీఎస్ పేరుతో మద్దతు ఇవ్వడం చాలా విచారకరం అన్నారు. ఇప్పటికైనా బయటపడండి అనే విజ్ఞప్తి చేశారుజీ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మానికొండ శ్రీధర్ మాదిగ,లామ్ డానియల్ మాదిగ,వైయస్ రాజు మాదిగ,పివి రమణయ్య,వేటుకూటి విజయ కుమార్, తుడుముల రమేష్,తదితరులు పాల్గొన్నారు.

4వేల గ్రామాల్లో రీసర్వే పూర్తి : సిద్ధార్థజైన్

విశాలాంధ్ర-విజయవాడ : అతి తక్కువ వ్యవధిలో " వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం" ద్వారా 4,000 గ్రామాలలో ల్యాండ్ రీసర్వే కార్యకలాపాలను పూర్తి చేసిన మొదటి రాష్ట్రంగా ఆంధ్ర ప్రదేశ్ భారత దేశం చరిత్రలో రికార్డును సొంతం చేసుకుందని సర్వే , సెటిల్ మెంట్, భూమి రికార్డులు కమీషన్ సిద్దార్ధ జైన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. భూ యజమానుల ప్రయోజనాలకు పెద్దపీట వేస్తూ ఈ పథకం రైతుల విశేష ఆదరణను చూరగొంటోందని పేర్కొన్నారు. ఈ పథకం ఆలంబనగా రాష్ట్ర సర్వే, సెటిల్ మెంట్ విభాగం పది సెంటీమీటర్ల ఖచ్చితత్వంతో భూకమత పటం, గ్రామ పటం, భూ హక్కు పత్రం తదితర భూమి రికార్డులు, అక్షాంశరేఖాంశలతో, డిజిటల్ రూపంలో అందించటం జరుగుతుందని తెలిపారు. నికరంగా 13,460 గ్రామాలలో పూర్తి కావాలసి ఉండగా, వాటిలో 12,836 గ్రామాలలో ఈ ప్రక్రియ పూర్తి అయ్యింది. అంటే 95శాతం గ్రామాలలో పూర్తి కాగా, కేవలం ఐదు శాతం గ్రామాలలో మాత్రమే డ్రోన్ ఫ్లై మిగిలి ఉందన్నారు. ఇలా మిగిలిన 624 గ్రామాలలో అక్టోబరు 15 నాటికి డ్రోన్ ఫ్లై పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని కమీషన్ సిద్దార్ధ జైన్ తెలిపారు. భూమికి సంబంధించిన అన్ని సేవలు ఏకీకృతం కాగా, ఏక గవాక్ష విధానంలోకి వచ్చాయన్నారు. గ్రామ సచివాలయంలో సమీకృత సర్వే, రిజిస్ట్రేషన్ మ్యుటేషన్ సేవలను అందించడం దేశంలోనే ఇదే మొదటిసారి అని చెప్పటంలో ఎటువంటి అతిశయోక్తి లేదన్నారు. ఏపీ రీసర్వే ప్రాజెక్ట్ భారతదేశంలోని అనేక రాష్ట్రాలకు రోల్ మోడల్‌గా నిలుస్తోందన్నారు. ముస్సోరీలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ మన అధికారులచే ఇతర రాష్ట్రాల వారికి రీ-సర్వే శిక్షణలను ఇప్పిస్తుండటం ప్రత్యేకత అన్నారు.

వైఎస్ఆర్ పించన్లు పంపిణీ

విశాలాంధ్ర-విజయవాడ (వన్‌టౌన్): అర్హులైన ప్రజలకు ప్రభుత్వం సంక్షేమ పథకాలు ఉండగా ఉంటున్నాయని విజయవాడ స్టాండింగ్ కమిటీ సభ్యులు, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ అన్నారు. మంగళవారం కొత్తపేటలోని సచివాలయంలో కొత్తగా మంజురైన వైఎస్ఆర్ పెన్షన్ కానుకలను లబ్దిదారులకు అందచేశారు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మికు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. మరుపిళ్ళ రాజేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అందజేయడమే లక్ష్యంగా వెల్లంపల్లి శ్రీనివాసరావు, మేయర్ రాయన భాగ్యలక్ష్మి ప్రత్యేక చొరవ చూపుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా చూస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పక్కుర్తి రామకృష్ణ, మరుపిళ్ళ తిలక్, పిళ్ళ ఆనంద్ కుమార్, 51 వ డివిజన్ సచివాలయల సెక్రటరీలు రమేష్, ఆంజనేయులు, వీర ప్రసాద్, శ్రీనివాస్, వెల్ఫేర్ అధికారులు వాలంటీర్లు పాల్గొన్నారు

పూల మార్కెట్‌లో ధరల పట్టిక ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : నగరంలో ఉన్న మున్సిపల్ పూల మార్కెట్‌లో కొంతమంది వ్యాపారులు ఇష్టాను సారంగా ధరలను పెంచుచూ (చిల్లర) రిటైల్ వ్యాపారము చేసే పూల వ్యాపారులు, కార్మికులు, పూల డెకరేషన్ వ్యాపారులను తీవ్రమైన ఇబ్బందులకు గురి చేస్తూ తమ జీవితాలను ఆర్థికంగా దెబ్బతీ స్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం గాంధీనగర్‌లోని ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో రెహమాన్,గౌస్,రమేష్,కాజా, బాజీ ఖలీల్ వసీలు మాట్లాడుతూ రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా ఈ మార్కెట్‌లో ఉన్న కొంతమంది వ్యాపారులు వారి ఇష్టానుసారముగా ధరలను పెంచుచూ (చిల్లర) రిటైల్ వ్యాపారము చేసే వారిని అనేక రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు.పూల డెకరేషన్ వ్యాపారులకు సరైన సమయం లో సప్లయి ఇవ్వకుండా, కొన్ని సంధర్భాలలో నాసిరకం సరుకు అంటగడుతూ, రేట్లను విపరీతంగా పెంచి మా శ్రమను దోచు కుంటున్నారన్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు కూరగాయల మార్కెట్లో ఏర్పాటుచేసి విధంగానే పూల మార్కెట్ లో కూడా ధరల పట్టికను ఏర్పాటు చేసి అటు వినియోగదారులకు మాకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, వజీర్, సురేష్, హుస్సేన్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

చేయూత లబ్ధిదారులకు అవగాహన

విశాలాంధ్ర-గంపలగూడెం : జగనన్న పాలవెల్లువ లో భాగంగా మంగళవారం గంపలగూడెం మండలంలోని ఊటుకూరు, దుందిరాలపాడు, తునికిపాడు, గాదే వారిగూడెం మరియు రాజుల పాలెం గ్రామాల వైయస్సార్ చేయూత లబ్ధిదారులకు ఊటుకూరు 2 రైతు భరోసా కేంద్రం వద్ద అవగాహన సదస్సు నిర్వహించారు. లోన్ మేళ లో పాడి పశువులు కొనుగోలుదారులకు కృష్ణాజిల్లా సహకార సంస్థ బ్యాంకు ద్వారా రైతులకు పాడి పశువులు కొనుగోలునకు రుణ సౌకర్యం కల్పిస్తారు. ఈ సమావేశంలో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎర్రమల. పిచ్చిరెడ్డి, తహసిల్దార్ జి. బాలకృష్ణారెడ్డి, గంపలగూడెం పశు వైద్యులు సాయి కృష్ణ , నెమలి పశు వైద్యులు అభిలాష్, ఊట్కూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు ఆళ్లపాటి. ఉమామహేశ్వర రావు , దుందిరాలపాడు సర్పంచ్ బంకా. బాబురావు, దుందిరాలపాడు ఎంపీటీసీ సభ్యులు తాళ్లూరు. వెంకట్రావమ్మ లబ్ధిదారులు పాల్గొన్నారు.

చిరుధాన్యాల్లో పోషక విలువలు

విశాలాంధ్ర-నందిగామ: డాక్టర్ కే ఎల్ రావు కృషి విజ్ఞాన కేంద్రం, గరికపాడు నందిగామ మండలం లో పల్లగిరి గ్రామంలో హరిజనవాడలో ఉన్నటువంటి అంగన్వాడీ కేంద్రంలో గృహ విజ్ఞాన శాస్త్రవేత్త డాక్టర్ ఆర్ ప్రభావతి చే అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరము లో భాగంగా చిరుధాన్యాల యొక్క పోషక విలువలు మరియు రోజువారీ జీవితంలో వాటి యొక్క ఆవశ్యకతను తెలియజేయడం జరిగింది. తర్వాత వివిధ రకాల ఆహార పదార్థాల ను చిరుధాన్యాలతో తయారీ మరియు వాటి విలువ ఆధారిత ఉత్పత్తుల తో ఉపాధిగా స్వీకరించే మార్గాలను గ్రామీణ మహిళలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు, సచివాలయ సిబ్బంది అంగన్వాడీ సిబ్బంది, డ్వాక్రా మహిళలు మరియు కె.వి.కె సిబ్బంది పాల్గొనడం జరిగింది.

తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలి

విశాలాంధ్ర-విజయవాడ (గాంధీనగర్) : తూర్పు కాపులకు ఓబీసీ రిజర్వేషన్ కల్పించాలని తూర్పు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ప్రధాన కార్యదర్శి చింతా సింహాచలం రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. మంగళవారం గాంధీనగర్ ప్రెస్ క్లబ్ లో తూరుపు కాపు విద్యా విజ్ఞాన అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తూర్పు కాపులకు పునాది అయిన జిల్లాలలో తూర్పు కాపులకు న్యాయం చేశారన్నారు. బీసీ రిజర్వేషన్ కానీ ఓబీసీ రిజర్వేషన్ కానీ తమకు కల్పిస్తారని మనస్ఫూర్తిగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వేడుకుంటున్నామన్నారు. .ఈ సమావేశంలో కోన శ్రీహరి సత్యనారాయణ,చింతా సింహాచలం,పిన్నెటి, రామారావు, పి. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీ జెన్‌కోలో కాంట్రాక్టు పద్ధతి మేనేజిమెంట్ ట్రైనీ ఉద్యోగాలు

విశాలాంధ్ర బ్యూరో-అమరావతి: ఆంధ్రప్రదేశ్ పవర్ జనరేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ (ఏపీ జెన్కో)లో కాంట్రాక్టు పద్ధతిన 26 మేనేజిమెంట్ ట్రైనీ (కెమికల్) పోస్టుల భర్తీకిగాను దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఈ మేరకు విద్యుత్ సౌధ చీఫ్ జనరల్ మేనేజర్, ఏపీ జెన్కో కార్యాలయం ఒక ప్రకటన విడుదల చేసింది. ఎంఎస్సీ (కెమిస్ట్రీ) ప్రథమ శ్రేణి ఉత్తీర్ణతతో చదివిన అభ్యర్థులు ఈ పోస్టులకు దరఖాస్తు చేసేందుకు అర్హులు. జనరల్ అభ్యర్థుల వయస్సు ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ నాటికి 35 ఏళ్లలోపు ఉండాలి. రిజర్వుడు అభ్యర్థులకు అదనంగా ఐదేళ్ల సడలింపు ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులంతా ఇబ్రహీంపట్నం, వివిరెడ్డి నగర్, నెల్లూర్, విశాఖలోని కోల్ మైన్స్ తదితర ప్రాంతాల్లో కాంట్రాక్టు పద్ధతిన పనిచేయాల్సి ఉంటుంది. ఈ నెల 21వతేదీ లోగా అభ్యర్థులు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేయాలి.

అంకమ్మ వెండి తాపడానికి రూ.10 వేలు

విశాలాంధ్ర-పెనుగంచిప్రోలు : తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానంలోని అంకమ్మఅమ్మ వారివెండి తాపడం కు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ గుంటూరు జిల్లా గుంటూరు పట్టణంలోని వెన్ లాక్ ఫిష్ మార్కెట్ లోని గంగపుత్ర సంఘం వారు శ్రీ అంకమ్మ అమ్మవారి దేవాలయం వెండి తాపడం తయారు చేయు నిమిత్తం రూ.10 వేలు ఆలయ చైర్మన్ ఇంజం చెన్నకేశవరావు అందజేశారు. వారికి ప్రత్యేక పూజలు చేసి, ఆలయ అర్చకులు వేద పండితులచే ఆశీర్వచనం చేసి తీర్థ ప్రసాదములు అందజేశారు.

బాలల హక్కులపై అవగాహన

విశాలాంధ్ర-నందిగామ: డాన్ బాస్కో నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో మంగళవారం నందిగామ సచివాలయంలో బాలల హక్కులపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవజీవన్ బాల భవన్ స్వచ్ఛంద సేవ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ మెరుగు రత్నం మాట్లాడుతూ బాలల హక్కులైన జీవించే హక్కు, రక్షణ పొందే హక్కు, పాల్గొనే హక్కు అభివృద్ధి చెందే హక్కు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ చిన్నంశెట్టి నాగేశ్వరరావు వార్డు సభ్యులు మార్కపుడి వర కుమార్ వీఆర్వో కొల్లి నరేష్, మహిళా సంరక్షణ కార్యదర్శి చదల శ్రావణి వైయస్సార్ క్లినిక్ డాక్టర్ నవీన్ క్లినిక్ సిబ్బంది వలంటీర్లు అంగన్వాడి టీచర్లు ఆరోగ్య కార్యకర్తలు ఎస్ఎంసి మెంబర్లు పాల్గొన్నారు.

మహారాజశ్రీ 5వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయవాడ
ఓ.యస్.నెం : 1409/2019

బిట్వీన్ :
కొమ్మిరాల శారద - వాది
మరియు
1) దళాయి రమణ
1) దళాయి కొండలరావు - ప్రతివాది
తండ్రి రామయ్య, హిందూ 55సంIIరాలు డోర్ నెం : 6-7-22, వీరయ్య స్ట్రీట్, టైలరుపేట, విజయవాడ -1

పై నెంబరు దావాలో 2వ ప్రతివాది హాజరు నిమిత్తము ది.21-09-2023 నాటికి వాయిదా వేసినారు. ఆ రోజు ఉదయము గంII 10.30నిIIలకు 2వ ప్రతివాది గాని ఆయన తరుపున లాయరు గారు గాని కోర్టు వారి ఎదుట హాజరుకావలెను. లేనిచో 2వ ప్రతివాది పరోక్షము నందు దావా తీర్మానింపబడును.
(కోర్టు వారి ఉత్తర్వులననుసరించి)

ఎమ్.ఎస్.సాయిలీల, M.A.M.L
అడ్వకేట్, బ్రాహ్మణవీధి, విజయవాడ -1.
సెల్ : 9441519162

IN THE COURT OF SENIOR CIVIL JUDGE AT GANNAVARAM
E.P. No. 1/2023 in O.S.No.2/2018
Between:
Yerramsetti Sri Hari ... DHR
AND
Annavarapu Siva Sankara Rao .... JDR
To,
Annavarapu Siva Sankara Rao, S/o. Venkateswarlu, D.No.49-4/1-10B, Karmel Nagar, Adarsha Colony, Gunadala, Vijayawada-520 004.
పై నెంబరు ఇ.పి. నందు జేడీఆర్ అయిన మీరు నోటీసులు అందుకొనక కాలయాపన చేయుచు న్నందున ఈ నోటీసు ద్వారా మీకు తెలియ జేయునది ఏమనగా... ది.30-09-2023 తేదీన ఉదయం గం.10.30ని.లకు శ్రీ కోర్టు వారి ఎదుట మీరు స్వయముగా గానీ, మీ న్యాయవాది ద్వారా గానీ హాజరై మీ అభ్యంతరాలు తెలియ జేసుకొనగలరు. లేనియెడల మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు పై ఇ.పి. నందు తదుపరి ఉత్తర్వులు జారీ చేయుగలరని తెలియజేయడమైనది.
/// BY COURT ORDER ///
Y. Pulla Reddy
Advocate for DHR
Vijayawada
Vijayawada
Dt: 12-09-2023

BEFORE THE DISTRICT CONSUMERS REDRESSAL FORUM: KRISHNA DISTRICT AT VIJAYAWADA
Consumer Dispute Case No: 125 / 2023
Between:
Mittinti Chandra Sekhar ... Complainant
AND
M/s. Consulting Rooms Pvt Ltd and Another ... Opposite Parties
To:
Opposite Party No-2.
M/s. Jeeves Consumer Services Pvt Ltd, The Authorized MARKQ Servicing Centre by Flipkart, Office situated at D.No-32-2-6, Anjamma Street, Beside ACT Broad Band Office, Mogulrajapuram, Vijayawada-520 010.. Notice is hereby given under Section-28 A of the Consumer Protection Act, that the petitioner has applied to this Forum praying to grant compensation and other reliefs as prayed for in the petition. You are hereby summoned to appear before the Forum in person or by a pleader duly instructed and able to answer all the material questions relating to the petition or who shall be accompanies by some other person able to answer all such questions on the 17th day of October, 2023 at 10.30 clock in the forenoon answer the claim and your are directed to produce on that day all the documents upon which you intend to rely in support of defense. Take notice that in defaults of your appearance on the before mentioned that suit will be heard and determined in your absence.
(By Order of the Court)
E.S.Prasad
E.Subhadra, B.Pavan Kumar
Advocates,
Dasari Vari Street, Surya Rao Pet,
Vijayawada-2.
Vijayawada
Dt: 12-09-2023
Ph: 98481-63866

బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
ది ఒబెరాయ్ కార్పొరేట్ టవర్, బిల్డింగ్ నం.11, 1వ అంతస్తు, డిఎల్ఎఫ్ సైబర్ సిటీ, ఫేజ్-2,
గురుగ్రామ్-122002, హర్యానా, ఇండియా. ఫోన్ : +91 124 4958600, ఇ-మెయిల్ : sarfaesi.bmwfs@bmw.in

అనుబంధం-4-ఎ [నిబంధన 8(6) చూడుము]
స్థిర ఆస్తుల విక్రయం కొరకు అమ్మకపు నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6) తో చదివే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ ఎసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 కింద స్థిర ఆస్తుల విక్రయం కొరకు ఇ-వేలం అమ్మకపు నోటీసు.
ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి, ప్రత్యేకించి రుణగ్రహీత(లు) మరియు హామీదారు(లు)కు తెలియజేయునది ఏమనగా.. ఈ కింద పేర్కొన్న స్థిర ఆస్తులు సెక్యూరిటీ క్రెడిటార్‌కు తనఖాపెట్టిన/ఛార్జి చేయడమైనది. సి&బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ అనగా సెక్యూర్డ్ క్రెడిటార్ భౌతికంగా స్వాధీనపర్చుకున్న ఈ స్థిరఆస్తులను ఈ కింద తెలిపినట్లుగా 'ఎక్కడ ఉన్నది ఉన్నట్లు', 'ఉన్నది ఉన్నట్లుగా' మరియు 'అక్కడ ఉన్నది ఏమైనా' ప్రాతిపదికపై విక్రయించబడును.
రుణగ్రహీత, హామీదారు, తనఖాదారు మరియు రాబట్టవలసిన బకాయి వివరాలు:

క్రమ సంఖ్య	రుణగ్రహీత/హామీదారు/తనఖాదారు	రాబట్టవలసిన బకాయి మొత్తం (ఐఎన్ఆర్)
1.	తల్వార్ మొబైల్స్ ప్రైవేట్ లిమిటెడ్ (రుణగ్రహీత) గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం.160 (44/45), సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003 అరుణ తల్వార్ (సహ-రుణగ్రహీత) 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నం.12, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034. శ్రీ సరల్ తల్వార్ (హామీదారు) 7-2-31/ఏ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్‌నగర్, హైదరాబాద్-500018. శ్రీ సునీల్ తల్వార్ (హామీదారు) 8-2-293/82/హెచ్‌హెచ్/26, హుడా హైట్స్ రోడ్ నం.12, బంజారా హిల్స్, హైదరాబాద్ 500034. శ్రీ భట్రేపూడి శ్రీనివాస్, గ్రౌండ్ ఫ్లోర్, ప్లాట్ నం.160 (44/45), సర్దార్ పటేల్ రోడ్, సికింద్రాబాద్, హైదరాబాద్-500003 శ్రీ సాకేత్ తల్వార్ (హామీదారు), 7-2-31/ఏ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్‌నగర్, హైదరాబాద్-500018. తల్వార్ ఆటో గ్యారేజెస్ ప్రైవేట్ లిమిటెడ్ (హామీదారు) 7-2-31/ఏ, బి-31, 1వ అంతస్తు, ఇండస్ట్రియల్ ఎస్టేట్, తల్వార్ టవర్స్, సనత్‌నగర్, హైదరాబాద్-500018.	31.08.2021 నాటికి రూ.30,67,29,390/- (ముప్పై కోట్ల అరవైఏడు లక్షల ఇరవై తొమ్మిది వేల మూడు వందల తొంభై రూపాయలు మాత్రమే) ప్లస్ దానిపై విధించబడని వడ్డీ మరియు రుణగ్రహీతలు మరియు హామీదారుల నుంచి సెక్యూర్డ్ క్రెడిటార్‌కు రావాల్సిన ఖర్చులు

స్థిర ఆస్తి, రిజర్వు ధర, డిపాజిట్ చేయు ధరావత్తు సొమ్ము (ఈఎండీ), ఏవైనా ఉంటే తెలిసిన రుణభారాలు, విక్రయం యొక్క ఇతర వివారాలు ఈ కింది విధంగా:

క్రమ సంఖ్య	స్థిర ఆస్తి వివరాలు	రిజర్వు ధర (ఐఎన్ఆర్)	ఈఎండీ (ఐఎన్ఆర్)	ఈఎండీ సమర్పణకు చివరి తేదీ&సమయం	వేలం విక్రయం యొక్క తేదీ&సమయం	తనిఖీ తేదీ & సమయం	రుణ భారాలు
1	ఆంధ్రప్రదేశ్, కృష్ణా జిల్లా, విజయవాడ, విజయవాడ- నూజివీడు రోడ్డు, కుందావారి కండ్రిగ, దగ్గరి డోర్ నం.78-1-15 వద్ద ఆర్.ఎస్.నం.73/4 ఆధారంగా గల 2516.8 చదరపు గజాలు లేదా 2104.3 చదరపు మీటర్ల కొలత ఖాళీ స్థలం మొత్తంగా.	5,22,90,000/-	52,29,000/-	03.10.2023 (సా.05:00 గం.వరకు)	04.10.2023 (మ.01:00 నుంచి 02:00 గం.వరకు)	22.09.2023 (ఉ.10:00 గం. నుంచి సా.04:00 గం.)	తెలియదు

స్థిర ఆస్తి రిజర్వు ధర కన్నా తక్కువకు విక్రయించబడదు
సర్ఫేసీ చట్టం, 2002 కింద 30 రోజుల చట్టబద్ధ విక్రయ నోటీసు
పైన పేర్కొన్న బకాయి మొత్తాలను ఈ నోటీసు ప్రచురణ తేదీ నుంచి 30 రోజుల్లోగా చెల్లించవలసిందిగా ఇందుమూలంగా రుణగ్రహీతలు/హామీదారు/తనఖాదారులకు నోటీసు ఇవ్వడమైనది. విఫలమైనట్లయితే బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ సర్ఫేసీ చట్టం, 2002లో పొందుపర్చిన నిబంధనల ప్రకారం ఆస్తిని విక్రయిస్తుందని తెలియజేయడమైనది.
తేదీ: 13.09.2023
ప్రదేశము: విజయవాడ
సం/- అధీకృత అధికారి
బీఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

స్టాట్యూటరీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(6)/ రూల్ 9(1)ప్రకారం చట్టబద్ధ 30 రోజుల విక్రయ నోటీసు.
పైన పేర్కొన్న రుణగ్రహీత/లు మరియు హామీదారుడు/ల రుణానికి సంబంధించి పైన పేర్కొన్న తేదీలో నిర్వహించే ఇ-వేలానికి సంబంధించి దీనిని సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్, 2002లోని రూల్ 8(5) మరియు 8(6) దీనితో పాటు చదవదగిన రూల్ 9(1) కింద విక్రయ నోటీసుగా కూడా పరిగణించాలి.
షరతులు & నిబంధనలు:
ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా మాత్రమే వేలం/బిడ్డింగ్ నిర్వహించబడును. దీని యొక్క వెబ్‌సైట్ https://sarfaesi.auctiontiger.net బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనే ముందుగా దయచేసి వెబ్‌సైట్‌ను సందర్శించి షరతులు మరియు నిబంధనలను పొందవచ్చును లేదా శ్రీ మౌలిక్ శ్రీమాలి గారిని 9173528727 సెల్ నెంబరుపై/బల్‌ప్రీత్ సింగ్ బాత్రా గారిని 9654456771 సెల్ నెంబరుపై సంప్రదించాలి.
1) ఇ-వేలం "ఎక్కడ ఉన్నవి అక్కడ అలాగే" "ఏదైతే ఉన్నదో అదే విధంగా" మరియు "ఏదైతే ఎలా ఉన్నదో అలాగే" అనే ప్రాతిపదికన నిర్వహించబడును. అధీకృత అధికారికి ఉన్న సమాచారం మరియు పరిజ్ఞానం మేరకు ఆస్తిపై ఎలాంటి తాకట్టు లేదు. ఏదేమైనప్పటికీ, ఔత్సాహిక వేలందారులు తాకట్టులకు సంబంధించి వారే స్వయంగా విచారణ జరుపుకోవాలి, వేలం నిర్వహించే ఆస్తుల యొక్క టైటిల్ యొక్క హక్కులు/క్లెయిమ్స్/బకాయిలకు సంబంధించి బిడ్ సమర్పణకు ముందుగా విచారణ జరుపుకోవాలి. థర్డ్ పార్టీ క్లెయిమ్స్/రైట్స్/బకాయిలకు అధీకృత అధికారి/సెక్యూర్డ్ క్రెడిటార్ ఎలాంటి బాధ్యత వహించరని తెలియజేయనైనది.
2) ఆసక్తి గల బిడ్డరుదారులు బిడ్ దాఖలుచేయుటకు ముందు ఆస్తి గురించి తనిఖీ చేసి మరియు తమంతటతాముగా సంతృప్తి చెందడం వారి బాధ్యతగా భావించగలరు. పైన పేర్కొన్న తేదీ మరియు సమయంలో అధీకృత అధికారి నుంచి వేలం కంటే ముందుగా 48 గంటల ముందుగా ఆస్తిని తనిఖీ చేసుకోవాలి. బిడ్డర్ల ద్వారా చట్టబద్ధమైన ప్రభుత్వ బకాయిలను అనగా ఆస్తి యొక్క పన్నులు, సేల్ టాక్స్, ఎక్సైజ్ సుంకాలు తదితరమైన బకాయిలను విద్యుత్ బకాయిలను, మెయింటెనెన్స్ ఛార్జీలను తదితరమైన వాటి గురించి ముందస్తుగా తెలుసుకోవాలి.
3) ఆస్తులను రిజర్వ్ ధర కంటే తక్కువ ధరకు విక్రయించడం జరగదు మరియు వేలంలో పాల్గొనే బిడ్డర్లు ఇ-వేలం కొనసాగుతున్న సమయంలో వృద్ధి చేసుకోవచ్చును. రిజర్వ్ ధర కంటే తక్కువగా కోట్ చేయబడిన బిడ్ తిరస్కరించబడును మరియు అప్పటికే చెల్లించిన ఇఎండి తిరిగి ఇవ్వకుండా జప్తు చేయబడుతుంది.
4) రిజర్వు ధరలో 10% ధరావత్తును ఆర్టీజీఎస్/నెఫ్ట్/ఫండ్ ట్రాన్స్ఫర్ ద్వారా బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క ఖాతాపై (అకౌంట్ నెంబర్ బిఎండబ్ల్యుఎఫ్ 0011017, ఐఎఫ్ఎస్‌సి కోడ్: సిటిబిఐ 0000002 సిటిబిఐ బ్యాంక్) తేదీ: 03-10-2023 లేదా అంతకంటే ముందుగా ఔత్సాహిక బిడ్డర్ ద్వారా చెల్లించాల్సి ఉంటుంది. చెల్లించిన ఇఎండిపై ఎలాంటి వడ్డీ ఇవ్వబడదు.
5) ఇఎండి చెల్లింపు జరిగిన తర్వాత, ఔత్సాహిక వేలందారులంతా దిగువ పేర్కొన్న డాక్యుమెంట్లను సమర్పించాలి. ఇ-మెయిల్ ఐడీ యొక్క వివరాలు: sarfaesi.bmwfs@bmw.in maulik.sharimali@auctiontiger.net
ఎ) యుటిఆర్/ఆర్టీజీఎస్ యొక్క రిఫరెన్స్ నెంబర్/ నెఫ్ట్ యొక్క రిఫరెన్స్ నెంబర్ మరియు దీనితో పాటు రద్దు చేయబడిన చెక్కు ద్వారా ఇఎండి చెల్లింపు జరిగిన అక్నాలెడ్జిమెంట్
బి) పాన్, ఆధార్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ యొక్క స్వీయ ధ్రువీకరణ ఫొటో కాపీలు
సి) బిడ్డర్ల యొక్క పేరు, చిరునామా, సంప్రదించాల్సిన నెంబర్, ఇ-మెయిల్ ఐడీ డి) ఆన్‌లైన్ ఇఎండి యొక్క రిఫండ్ కోసం బిడ్డర్ యొక్క ఖాతా వివరాలు
ఇ) ఒకవేళ బిడ్డర్ కార్పొరేట్ పర్సన్ అయి ఉన్నట్లయితే దీనికి మద్దతుగా సరైన బోర్డు తీర్మానం
6) ఔత్సాహిక బిడ్డర్లు వారి యొక్క పేర్లను https://sarfaesi.auctiontiger.net పై రిజిస్టర్ చేసుకోవాలి మరియు ఇ-వేలం కోసం యూజర్ ఐడీ మరియు పాస్‌వర్డ్‌ను పొందాలి. ఇఎండి లేకుండా వచ్చే బిడ్స్ తిరస్కరించబడతాయి.
7) వేలంలో విఫలమైన బిడ్డర్లకు వారు చెల్లించిన ఇఎండిని వేలం ముగిసిన తేదీ నుంచి 7 ఏడు పనిదినాల తర్వాత చెల్లించబడును.
8) పైన పేర్కొన్న ప్రకారం రిజర్వ్ ధర వద్ద ఇ-వేలం ప్రారంభించబడును. బిడ్డర్లు వారి యొక్క ఆఫర్ను రూ. 5,00,000/- దీని యొక్క తదనంతరం బిడ్లను పెంచబడును. ఇ-వేలం ముగిసే సమయానికి అత్యధిక మొత్తంలో బిడ్ సమర్పించే బిడ్డరు వేలంలో సఫలీకృతులైన బిడ్డర్‌గా ప్రకటించబడతారు. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా వేలంలో సఫలీకృతులైన బిడ్డరుకు విక్రయంలో సఫలీకృతులుగా ప్రకటించడం జరుగుతుంది.
9) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా విక్రయ ధ్రువీకరణ జరిగిన 24 గంటల్లో వేలంలో సఫలీకృతులైన బిడ్డర్ విక్రయ మొత్తం నుంచి (ఇఎండితో కలుపుకొని) 25శాతం చెల్లించాల్సి ఉంటుంది. మిగతా 75శాతం మొత్తాన్ని విక్రయ ధర నుంచి లెక్కించి బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ ద్వారా విక్రయ ధ్రువీకరణ జరిగిన 15రోజుల లోపు చెల్లించాల్సి ఉంటుంది లేదా అధీకృత అధికారిని సంప్రదించి ఇరువురి అంగీకారం మేరకు దీనికి సంబంధించిన కాలపరిమితిని పొడిగించవచ్చును. ఈక్రమంలో అధీకృత అధికారి యొక్క విచక్షణ అధికారం మేరకు నిర్ణయించబడును. ఒకవేళ మిగతా మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనట్లయితే అప్పటికే చెల్లించిన ఇఎండి అధీకృత అధికారి ద్వారా జప్తు చేయబడుతుంది. దీని కోసం అధీకృత అధికారి ఎలాంటి సమాచారం ఇవ్వాల్సిన అవసరం లేదు మరియు ఆస్తిని మరోసారి విక్రయించబడును. సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా ఈ క్రమంలో ఎలాంటి క్లెయిమ్లు ఉండవని గమనించాలి.
10) అన్ని రకాల ఛార్జీలు అనగా రవాణా ఖర్చులు, స్టాంప్ డ్యూటీలు, జీఎస్టీ, రిజిస్ట్రేషన్ ఛార్జీలు తదితరమైనవి వేలంలో సఫలీకృతులైన బిడ్డర్లు మాత్రమే భరించాల్సి ఉంటుంది.
11) బిడ్డర్లు ఇ-వేలంలో పాల్గొనేందుకు వారి యొక్క కార్యాలయం/ వారికి నచ్చిన ప్రదేశం నుంచి పాల్గొనవచ్చును. దీని కోసం అవసరమయ్యే ఇంటర్ నెట్ కనెక్షన్‌ను అతడు/ వారు మాత్రమే సమకూర్చుకోవాల్సి ఉంటుంది. అధీకృత అధికారి మరియు/లేదా సర్వీస్ ప్రొవైడర్, ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్‌లో ఉత్పన్నమయ్యే సమస్యలు, సిస్టమ్ క్రాష్ డౌన్, విద్యుత్ సరఫరాలో అంతరాయం తదితర సమస్యలకు బాధ్యత వహించరని తెలుసుకోవాలి. 12 పైన పేర్కొన్న హామీగా పెట్టిన ఆస్తి ప్రస్తుతం అధీకృత అధికారి యొక్క స్వాధీనంలో ఉన్నది. ఇ-వేలం విక్రయం ముగిసిన తర్వాత మరియు విక్రయించిన మొత్తం పొందిన తర్వాత, సెక్యూర్డ్ ఆస్తులను వేలంలో సఫలీకృతులైన బిడ్డర్‌కు అధీకృత అధికారి ద్వారా అందజేయడం జరుగుతుంది. 13) అధీకృత అధికారి ఎలాంటి బిడ్‌ను లేదా బిడ్లను అంగీకరించడం లేదా తిరస్కరించే అధికారం కల్గి ఉంటారు లేదా విక్రయాన్ని వాయిదా వేయడం/పోస్ట్ పోన్ చేయబడం/ రద్దు చేయడం/ విక్రయం యొక్క షరతులు మరియు నిబంధనల్లో మార్పులను చేపట్టడం వంటివి వేలం కంటే ముందుగా ఎలాంటి సమాచారం ఇవ్వకుండా మరియు ఎలాంటి కారణం చూపకుండా మార్చుకునే అధికారం అధీకృత అధికారికి ఉన్నదని తెలియజేయనైనది. ఈక్రమంలో అధీకృత అధికారి యొక్క నిర్ణయమే తుది నిర్ణయం మరియు అందరూ పాటించాల్సి ఉంటుంది. 14) సెక్యూర్డ్ క్రెడిటార్ ద్వారా మాత్రమే ఆస్తులను ఎలాంటి ఛార్జీలు లేకుండా తాకట్టులేకుండా విక్రయించబడును.
15) ఎలాంటి ఛార్జ్, ఆస్తిపై హక్కు, తాకట్టు, ఆస్తి పన్నులు లేదా ప్రభుత్వానికి చెల్లించాల్సిన పన్నులు లేదా ఆస్తులకు సంబంధించి చెల్లించాల్సిన బకాయిలకు సెక్యూర్డ్ క్రెడిటార్ ఎలాంటి బాధ్యత వహించరని తెలియజేయనైనది.
16) ఆస్తులకు సంబంధించి చట్టబద్ధమైన ఎలాంటి అప్పులు లేవు. తదనంతరం ఒకవేళ ఎలాంటి చట్టబద్ధమైన అప్పులు కనుగొనబడినట్లయితే, వేలంలో సఫలీకృతులైన బిడ్డర్ మాత్రమే వారి యొక్క ఖర్చులు మరియు వ్యయ ప్రయాసలపైనే దీన్ని పరిష్కరించుకోవాల్సి ఉంటుంది. 17) సర్ఫేసీ యాక్ట్ నిర్దేశించిన షరతులు మరియు నిబంధనలు మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్ఫోర్స్మెంట్) రూల్స్, 2002లోని షరతులకు అనుగుణంగా ఆస్తులను విక్రయించబడును. కాబట్టి బిడ్డర్లంతా వేలంలో పాల్గొనే ముందు బిడ్లను సమర్పించే ముందుగా విక్రయానికి సంబంధించిన షరతులు మరియు నిబంధనలను జాగ్రత్తగా పరిశీలించుకోవాలని కోరడమైనది.
ఒకవేళ సందేహాలు ఉన్నట్లయితే, దయచేసి బిఎండబ్ల్యు ఇండియా ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రయివేట్ లిమిటెడ్ యొక్క సంబంధిత అధికారులను సంప్రదించాలి & ఇ-ప్రొక్యూర్మెంట్ టెక్నాలజీ లిమిటెడ్ యొక్క ఇ-మెయిల్ ఐడి: sarfaesi.bmwfs@bmw.in maulik.sharimali@auctiontiger.net
తేదీ: 13.09.2023
ప్రదేశము: విజయవాడ
సం/-
అధీకృత అధికారి